# కథ...?

— చూపా శివకోటి

నేను విజయవాడ నుంచి హైద్రాబాద్ చేరే సరికి పదిరోజులు పట్టింది. అనుకున్న ప్రకారమైతే — అయిదోనాడు చేరిపోవాలి. అయితే నా చిన్ననాటి స్నేహితుడు మా రామమోహన్ లీడింగ్ లాయర్ కలిసి ఆపాడు. వేరే ఇక్కడ అంత అర్జంటు పని లేకపోవడాన ఉన్నాను. మేం కాలేజీ చదువు నాల్గు సంవత్సరాలూ కలిసి చదివాం—ఒక్కచోట ఉన్నాం. కాలేజీ రాజకీయాలలోనూ ఒక్కటిగా మెలిగాం. ఆ రోజులను నెమరవేసుకుంటూ—ముచ్చట్లు చెప్పుకుంటూ ఉండిపోయాను. మనం బ్రతుకులో లక్షలూ — కోట్లూ గడించవచ్చునేమోగానీ ... ఒక్కక్షణం, గతాన్ని వెనక్కి తీసుకునిరాలేం *గదా!*

ఇంతెందుకు చంద్రమండలం ఎక్కాం, కుజుడి లోకి వెళ్తున్నాం. ఇక చేయలేనిదేముంది? అనుకుంటున్నాం కానీ నడుస్తున్న క్షణాన్ని ఒకటి రెండు 'లిప్త'ల పాటు ఆపగలమా?

నో... ఆపలేం ఇక్కడ మనం సాధించిన విజ్ఞాన భాండాగారమంతా ఎలా తెలాపోయి బేలగా నిల్చోవాల్సిందే?

గడచిన క్షణం తిరిగిరాదని ఈ సృష్టి నిర్దేశించింది. శాశించింది. ఈ చరాచరవర్తానికిదో శాపం. అంతే?

నా చిన్న కొడుకు 'నటరాజ' భావిలో పడిపోయాడని కబురు విన్నపుడు ఎలా అనిపించిందో తెలుసా?

ఒక్క అర గంటకు ముందు మా చిన్న బయటనే ఉన్నాడుగదా!

ఈ కాస్త కాలం వెనక్కి వెళ్తే ఏం?

నిజానికి మనం ఒక్కోసారి ఎంతెంత కాలం ఆగి ఎదురు చూస్తామో తెల్సు గదా! మరి ఎందుకు వెనక్కిరాదు? అనిపించింది.

పుట్టెడు దుఃఖం ముంచుకొనివచ్చింది. అలుపొచ్చిందాకా ఏడ్చాను. ఏంచేతనంటే?


మా చిన్న భావిలోకి ఈదాలని దిగలేదు. సరదాకీ దూకను లేదు... అందులో గుక్కెడు నీళ్ళయినా త్రాగుదామనుకోలేదు... మరీ?

కేవలం... మా దగ్గర పని చేస్తున్న 'వెంకట్' అనే పాలేరు మంచినీళ్ళ కోసం దిగి కాలు జారి మునిగిపోతూ 'బాబుగారూ!' అని కేకవేస్తే... వాణ్ణి రక్షించేందుకు భావిలోకి దుమికాడు 'వాడు బ్రతకాలి' అన్నదే ధ్యాస... వాడి కోరిక తీరింది... వెంకడు బ్రతికాడు... కానీ... 'బాబు' పోయాడు. ఇలాంటి వాని కోసం కాలం వెనక్కి రావడంలో తప్పు లేదనుకుంటాను అయినా రాలేదు...

మన పురాణాలలో... సుమతి... సూర్యుని ఆపిందంటారు...

త్రిమూర్తులూ... అష్టదిక్పాలకులూ... ఆవిడ దగ్గరకెళ్ళి... ఆమె కోరికలన్ని తీర్చి శాపాన్ని... వెనక్కి తీసుకొనేలా చేసారంటారు...

న్యాయానికి... ఆవిడ మా చిన్న కంటే... ఎలా గొప్పదో? ఆలోచించండి? సుమతి... తన పసుపుకుంకుమ కోసం... రోగగ్రస్తుడైన తన భర్త కోసం చేసిందే తప్ప... ఈ ప్రపంచానికి గానీ... పీడిత బాధితులకుగానీ... పరిగేదేం చేయలేదు గదా! మరి చిన్న అలా కాదు!



ఒక నిండు ప్రాణాన్ని రక్షించడానికి చేసాడు... రక్షించాడు.

అయినా కాలం ఆగలేదు...

ఇది న్యాయానికి చాలా అన్యాయం గదా!

మరి ఎక్కడుంది దోషం?

గౌతముడు జన్మరాహిత్యం కోసం చేసిన అన్వేషణలా... ఎంత నియమంగా నిర్దుష్టంగా ప్రయత్నించినా... సమాధానం దొరకదేం?

అయినా! మన భ్రమగానీ... బుద్ధుడికి ఏం దొరికింది? ఆదిశంకరులకూ రామానుజులవారికీ దొరికిందేమిటి?

ఈ నిర్వికారమైన... నిర్గుణమైన... అసంతృప్తి ప్రేరితమైన... బలవంతపు తృప్తి.

అదే! సుషుప్తిలోని అనురక్తి...

ఇది వారికి ఎంత ప్రశాంతత నిచ్చిందో? తెలీదు!

కానీ... ఇదంతా చూసాక...

ఇది దైవత్వం లేని సృష్టి... అనీ.

నిర్గుణంలోనుంచి పుట్టిన గుణమే ఈ సృష్టధర్మం! అనీ అనిపించింది.

మరి ఈ దేముడెవరు! ఈ ఆరాధన ఏమిటి?

ఏం లేదు! Trash 'God' is the only Human creation.

మనిషి సృష్టి అంటే.

It is a bare fact.

ఈ సృష్టి క్రమానికి ఆలంబనగా...

ఆటుపోటులకు పాటుగా...

భయానికి భీభత్సానికి ఆసరాగా...

అవ్యక్తపు దశకు... దిశగా...

మన ఊహల్లో... మెదలిన... అత్యంత గౌరవప్రదమైన "భ్రమ"...

'An illusion' ... ఆ అనంతమైన భ్రమే... భగవంతుడు. God... అదే అనంతానంతం... అదే నిరాకారం... అదే శూన్యం.

* * * * *

మా రామమోహన్ చదువుకునే రోజుల నుంచీ... అరాచకపు వాడే. చివరకు లాయరయ్యాడు. ఆ తరువాత కూడా... వాడు దాన్నే ఆశ్రయించాడు. He gets the thing's in that only - ఇంతెందుకు? వాడు ఎంత సాత్వికమైన పార్టీలో చేరినా... అందులోని అరాచకపు వారంతోనే ఉన్నాడు. వాడికి అక్కడే తృప్తి దొరుకుతుందేమో!?

వాడికి మంచీ—చెడూ తెలియనివి కాదు. తెల్సు... క్షుణ్ణంగా తెల్సు. కానీ...

వాడంతే...

అక్కడనుంచి బయలుదేరి ఓ పత్రిక ఎడిటర్ దగ్గరకెళ్ళాను. కలిసాడు. కుశల ప్రశ్నల తరువాత నా 'నవల'నేం చేసారు? ఎప్పుడు ప్రారంభిస్తున్నారు? అనడిగాను.

నవ్వాడతను...

నేనలాగే కూర్చున్నాను... ఆయన నవ్వుకు ఆయనే సమాధానం చెప్పాలి గదా! 'మీ నవల ఉందిగానీ...' అని ఆగి 'ఫలానా సబ్జక్టుపైన వ్రాయండి వేద్దాం' అన్నాడు. అతనిలోని perverted మనస్తత్వానికి జాలనిపించింది. అతగాడు అడిగిన సబ్జక్టు నాకు తెల్సు గనుక వ్రాస్తాను మరి అది ఆ ఎడిటర్‌కు తెలియదుగదా! తెలియని దాన్ని అసలతను వేయనిచ్చునా? 'సరే' అన్నాను విచిత్రంగా చూసి.

అసలు... ని ఎడిటరయినా ఇలాడొంకతిరుగుడుగా చెప్పాల్సిన పని లేదు. 'మేం ఫలానా పద్ధతిలో వేసుకుంటున్నాం కనుక అక్కరలేదు' అని చెప్పొచ్చు కానీ అలా చేయడం లేదు.

అసలు వీరు ప్రస్తుతం చేస్తున్నది 'ప్యాచ్' వర్క్ మాత్రమే...

అదా... హడావుడిగా... నాల్గు రకాల వ్యాపార పుసోకళ్ళను చూసి.

'కథ' అంటే? అని అడిగానోకసారి! 'కథ ఇట్టా ఉంటేగాదు' అని ఓ ఎడిటర్ అంటే ఉర్కోలేక.

> **పెద్దపేరు**
>
> ఎడిటర్: మీరు పెద్ద పేరున్న రచయిత అని చెబుతున్నారు. కాని మీ రచనలు ఎక్కడా చదివినట్లు లేదు.
>
> రచయిత: అవునండి నా పేరు "వీర వెంకట సత్యనారాయణ వర ప్రసాదరావు."
>
> — టి.రామకృష్ణ, తెనాలి.

'కథా! కథ! చిన్న కథ. కథేగదా!' అని నవ్వాడు. ఆ నవ్వులో జీవం లేదు.

చాలా బాధనిపించింది.

ఇలాంటి వాళ్ళున్నారు మనకు...

వాళ్ళను 'ఎడిటర్లు' అనే దానికంటే 'లిటరరీ ప్రమోటర్స్ ఆఫ్ ఇగ్నోరెన్సు' (literacy promoter's of ignorance) అనవచ్చు.

బార్‌లో కూర్చుని కథా చర్చచేసి Final చేసేవాడొకడైతే స్నేహానికీ వైరానికీ అభిమానానికీ Final చేసేవాడొకడు.

'ఇంత పైకం ఇవ్వనే చూసుకుంటాను' అని Final చేసేవాడొకడు.

యాజమానుల చంచాల బాధలతో Final చేసేవాడొకడు.

ఇలా! చిత్ర విచిత్రగతులలో...

పామువడగ నీడన బితుకు బితుకుమంటూ.

సాహితీ ప్రాంగణంలో హితం కోల్పోయిన సాహిత్యం.

దయనీయంగా జీవశ్చవంలా కనిపిస్తోంది.

ఏమిటిది? అని ఎవరైనా అడిగితే...


'వ్యాపారయుగం ఇది. ఇలా అయితేనే పేపరు నడుస్తుంది' అంటున్నారు మరి నిజంగా ఈ 'వ్యాపారం' అంత పెద్దదా?

ఈ సమాజంలోని మనిషే. బ్రతుకుతెరువు కోసం నల్గురికి ఆసరా కోసం సౌకర్యం కోసం చేస్తున్నదేకదా! మనిషి మనుగడనూ, హితవునూ న్యాయా న్యాయాలనూ ఛిన్నాభిన్నం చేసేంత కిరాతకమైనదా! ఈ 'వ్యాపారం'?

అలాంటప్పుడు... 'నిర్వ్యాపారం' నయం గదా!

వస్తు మార్పిడిని సులువు చేసేందుకు పుట్టిన 'సిక్కా, నాణ్యం' (నికరపు విలువ) వెర్రి తల లేస్తే వదిలేద్దామేం?

అంత మాత్రం చేత మనిషికొచ్చే ప్రమాదమేం లేదుగదా!



వ్యాపారం...!

మనిషి మనుపు కోసం మేలు కోసం కాలం వృధాకాకుండా ఉండడం కోసం చేసేది అంతే కాని.........

తోటి మనిషిని మభ్యపెట్టి మోసం చేసి వాళ్ళ తెలియని తనాన్ని దోచుకొనేది కాదు.

అయితే కొందరు తెలివికల వాళ్ళు... వాళ్ళ సంధానకదాన్ని ఏర్పరుచుకొని ఈ వ్యాపారాన్ని మోసానికి స్వార్థానికి వినియోగించుకొని కోటీశ్వరు లవుతున్నారు! న్యాయానికి ఇలా చేసేది వ్యాపారం కాదు... దోపిడి.

ఈ సమాజంలో మనిషి బ్రతికేందుకు... అతను కోటీశ్వరుడైనా నిరుపేదయినా అరసోలెడు గింజలు చాలు (రోజుకు)

మరి అలాంటప్పుడు ఈ కొట్లెందుకు?

చేద్దామంటే... పని లేక... అల్లాడిపోతున్న వారున్నారు!

గోదాములనిండా గింజలుండి... తినమెతుకు ల్లేక చస్తున్నవారున్నారు!

తిన్నది అరగక వంటికిపట్టక కొవ్వు తరగక బాధపడేవాళ్ళు ఉన్నారు!

అంచేత!

'పరిమితినిమించి ఎవరు ఆర్జించినా దాచినా నేరమే...' అన్నది మన సమాజానికి న్యాయ సూత్రం కావాలి.

దీన్ని అధిగమించినవాడెవడైనా Criminal న గానే లెక్క. He must and should be punished నిర్దాక్షిణ్యంగా శిక్షించబడాలి. It must - ఈ ఒక్క సూత్రాన్ని మనం కాపాడుకుంటే— ఆర్థిక సంబంధమైన వైరితలలు అప్పలుండవు. ఆకలుండదు... దరిద్రముండదు... దాల్మియాలూ... హాజీమస్తాన్‌లు ఉండరు... పుట్టరు... బ్రతుకు భారమూ కాదు. జన జీవనం ప్రశాంతమవుతుంది. ఒక్క గాంధీ... ఒక్క గురజాడ... ఒక్క శ్రీ శ్రీ... ఒక్క గోపీ చంద్‌లు... ఈ మార్పుకు చాలరా? "దేశమును ప్రేమించుమన్నా మంచి అన్నది పెంచుమన్నా" అని ముక్తకంఠంతో అందాం... కదం కలిపినడుద్దాం... ప్రళయ ప్రభంజనం ఆవిర్భవిస్తుంది... ఈ స్వాతంత్ర్యం కోసం నిరంకుశంగానైనా ముందుకు నడవాలి! శభాష్‌లా! ఇది కథలా లేదా?

కథ గానీ, కావ్యం గానీ, నవలకానీ Historical ancyclopidia కానక్కరలేదు. సమాజానికి దర్పణంలా ఉంటూ... హితవు చెపితే చాలు... అది కథే.

నా 'చిన్న'కి

# బర్త్‌డే గ్రీటింగ్స్



పేరు: ఎస్.సాహితి
పుట్టినతేది: 12–7–1990
తల్లిదండ్రులు: శ్రీమతి జయలక్ష్మి సత్య నారాయణ
చిరునామా: ఇ.నెం. 8–62–28, విద్యానగర్, విశాఖపట్నం.



పేరు: సందీప్‌సరోదె
పుట్టినతేది: 24.4.1987
తల్లితండ్రులు: శ్రీమతి సురేష్, సరోదే
చిరునామా: లేదు



పేరు: ఎ.వెంకటరమణ, పుట్టినతేది:28.6.1990. తల్లిదండ్రులు: శ్రీమతి అమ్మాయమ్మ[illegible]గు నా-మా: దేశాయిపేట, దామ్మవాడ, వి[illegible].